

# నవభూమి

## జిల్లా అనుబంధం

22 మే,2025 గురువారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


## ఆడపిల్ల పుడితే ఇంటికి

# భారం కాదు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అమ్మాయిని ఇంటికి మహాలక్ష్మిలా భావించాలి
- పురుషులతో పోటీపడుతూ ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు
- వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి  వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 21:** ఆడపిల్ల పుడితే భారం కాదు ఇంటికి మణిహారం అని, అమ్మాయితో ఇంటికి మహలక్ష్మి వచ్చిందని భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో అనుషా కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్త అందంగా ఇంటిని ఆలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. గుత్తా అనుషా వెంకటరామారావు దంపతులకు



10మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్, పాప తల్లిదండ్రులతో పాటు అమ్మమ్మ, తాతయ్య, బంధువులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని పాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. సమాజానికి ఆడపిల్లల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. లిజిల్లా వ్యాప్తంగా ఆధికారులు ఈ కార్యక్రమంలో చిన్నారులను ఆశీర్వదించడం, సంతృప్తి కలుగుతుందని సంతోషాన్ని పంచుకున్నారు.లి కలెక్టర్ మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు ఆచరణ పట్ల గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అమ్మాయిలను మగవారితో సమానంగా విద్య, వైద్యం, న్యాయం, సంరక్షణ, సామాజిక ఎదుగుదల అంశాల పై అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్ధలో, సమాజం అత్యాధునిక అభివృద్ధిపథంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని. మహిళలను బాల్యం నుండే



ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని తెలియజేశారు.

ఆడబిడ్డలను గొప్ప స్ధానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాప



తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి మా పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా మా పాపను మంచిగా చదివించి ఉన్నత స్ధాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, వైరా తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు



## కాళేశ్వరం ప్రయాణమే

# చివరి మజిలీ

- యమభటులుగా మారిన సింగరేణి బొగ్గు టిప్పర్లు
- ఒకే రోజు గంటల వ్యవధిలో రెండు వేర్వేరు ప్రమాదాల
- ముగ్గురి మృతి - మరో నలుగురికి గాయాలు
- ఎయిర్ బాగ్స్ ఓపెన్ అయినా ప్రాణాలు నిలువలేదు
- అర్ధరాత్రి కార్‌ను ఢీకొట్టిన టిప్పర్





**కొత్తగూడెం మే 21 నవభూమి ప్రతినిధి:** నిబంధనలకు విరుద్ధంగా అతివేగం ట్రిప్పుల వేటలో బొగ్గు టిప్పర్లు గంటల వ్యవధిలో ముగ్గురి ప్రాణాలు బలిగొన్నాయి. సత్తుపల్లి జే వి ఆర్ ఓపెన్ కాస్ట్ నుండి రుద్రంపూర్ లోని కోల్ హ్యాండ్లిగ్ ప్లాంట్ బొగ్గు తెచ్చే సింగరేణి టిప్పర్లు గంటల వ్యవధి లో ముగ్గురి ప్రాణాలు బలిగొన్న సంఘటన ఇది. బొగ్గు సరఫరా చేసే టిప్పర్లు సత్తుపల్లి నుండి కొత్తగూడం నుండి సత్తుపల్లి కి నిరంతరం జాతీయ రహదారి పై పరుగులు పెడుతుంటాయి. అవి వస్తుంటే మృత్యువు మీదికి వస్తున్నట్టే ఉంటాయి. ఈ క్రమంలో అనేక మంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి అనేక ప్రమాదాలు జరిగినప్పటికీ దీనిపై రవాణా, పోలీసులు శాఖ వేగ నియంత్రణకు కనీస చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శ ఉంది. రోజు 70 టిప్పర్లు తిరుగుతున్నట్టు సమాచారం ప్రతి టిప్పర్ రోజుకి నాలుగు లోడ్లు రెండున్నర గంటల సమయంలోనే ఒక లోడ్ పూర్తి చేయాల్సి ఉంటుందని తెలుస్తుంది. డ్రైవర్లకు సరైన నిద్ర లేకపోవడం ఒక డ్రైవర్ 24 గంటలు డ్యూటీ చేయడం ఇవన్నీ వెరసి ప్రజల ప్రాణాలకు పెను ముప్పుగా మారాయి. మంగళవారం ఉదయం ఎర్రగుంట వద్ద టిప్పర్ ఢీకొని నుజ్జునుజ్జుగా మారి మౌలానా మృతి మరవక ముందే, ఆయన అంత్యక్రియలు ముగియక ముందే మంగళవారం అర్ధరాత్రి 12 గంటలు దాటాక చుంచుపల్లి మండలం టూ టౌన్ పరిధిలోని చంద్రగూడెం వద్ద బొగ్గు టిప్పర్ ఢీకొని ఇద్దరు మృతి చెందారు. మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. పెనగడప పంచాయతీ చంద్రగూడెం క్రాస్ రోడ్ వద్ద మంగళవారం అర్ధరాత్రి సత్తుపల్లి జేవిఆర్ఓసి నుండి వస్తున్న బొగ్గు టిప్పర్ భద్రాచలం నుండి తిరువూరు వెళ్తున్న కారును ఎదురుగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో ఆంధ్రప్రదేశ్ కోనసీమ జిల్లా అంబాజీపేట చిరుతపుడి గ్రామం ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వచ్చి భద్రాచలం నుండి తిరువూరు బంధువుల ఇంటికి మంగళవారం రాత్రి వెళుతున్న క్రమంలో కారు ముందు సీట్లో ఉన్న తల్లి కొడుకులు మృతి చెందారు. తల్లి

మేడిశెట్టి కనకదుర్గ (54) అక్కడికక్కడ మృతి చెందగా, కార్ నడుపుతున్న కొడుకు వెంకటరత్నం (36) రెండు కాళ్లు గుజ్జు అయ్యాయి. తాళ్లతో అతన్ని కార్ల నుండి బయటికి తీయడానికి రెండు గంటలకు పైగా శ్రమించారు. బయటికి తీసి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలిస్తుండగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద మృతి చెందాడు. కారులో ఎయిర్ బ్యాగ్ లు ఓపెన్ అయినప్పటికీ ఇద్దరు ప్రాణాలు నిలవలేదు. అంత బలంగా టిప్పర్ ఢీ కొట్టింది. కారు వెనక సీట్లో ఉన్న వెంకటరత్నం కూతురు దీక్షిత తలకు బలమైన గాయం కావడంతో ఆమెను ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.ఆమె పరిస్థితి విషమంగా ఉంది

మృతుడి తండ్రి మామిడి శెట్టి వెంకటపతి, వెంకటరత్నం భార్య జ్యోతి స్వరూప, కొడుకు చేతన్ శిరీష్,కు గాయాలయ్యాయి

# మావోయిస్టు సుప్రీం కమాండర్ నంబాల కేశవరావు మృతితో కలవరం



**కొత్తగూడెం / రాయపూర్ మే 21 నవభూమి ప్రతినిధి:** ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్‌లో బుధవారం జరిగిన ఎన్కౌంటర్‌లో మావోయిస్టు సుప్రీం కమాండర్ నంబాల కేశవరావు (67) అలియాస్ బసవరాజు మృతి చెందారు. సుదీర్ఘ సాయుధ పోరాట సేనాని, అనేక ఎత్తుగడలు, యుద్ధ వ్యూహాలు, రణతంత్రాలు, దాడికి స్కెచ్ వేస్తే పర్‌ఫెక్ట్ ఆచరణ నంబాల కేశవరావు కు వెన్నతో పెట్టిన విద్య. మావోయిస్టు పార్టీకి అగ్రనేతల్ని కోల్పోవడం ఇదే మొదటిసారి కాదు. కానీ ఈ షాక్ అనూహ్యం, కోలుకోలేని దెబ్బ అనే చెప్పవచ్చు. దుర్భేద్యమైన రక్షణ వలయం నడుమ ఉండే తనను కేంద్ర బలగాలు చంపగలిగారు అంటే ఎంతో మందిని దాటి బలగాలు ముందుకుపోయి ఉంటాయి. గతం అనేక మంది మావోయిస్టు అగ్రనేతలు చత్తీస్గఢ్ లో అనారోగ్యంతో మృతి చెందారు. నారాయపూర్ జిల్లాలో జరిగిన ఈ ఎన్కౌంటర్ లో మొత్తం 28 మంది మృతి చెందారు. కేశవరావు ది శ్రీకాకుళం జియన్న పేట స్వగ్రామం. తండి ఉపాధ్యాయుడు

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళి



**కొత్తగూడెం మే 21 నవభూమి ప్రతినిధి:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 34 వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం ఎంజీ రోడ్ లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.ఏ రజాక్,మాదా శ్రీరాములు, డాక్టర్ ఖాన్,12 వార్డు పాషా, సామంతుల, శంకర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, ఎర్రజెండా ఎగురవేయాలి

## - ఆరెకోడుతండాలో నూతన సిపిఐ శాఖ, మహిళా సమాఖ్య కమిటీలు ఏకగ్రీవ ఎన్నిక

**ఖమ్మం రూరల్, నవభూమి, మే 21:** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రజెండా ఎగురవేయాలని రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు తండాలో సిపిఐ గ్రామ శాఖ మహాసభను బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొహమ్మద్ మౌలానా, దండి సురేష్ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. గ్రామంలో సిపిఐ పార్టీని బలోపేతం చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం నూతన సిపిఐ గ్రామ శాఖ, మహిళ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఐ శాఖ కార్యదర్శిగా నునావత్ మల్సూర్, సహాయ కార్యదర్శిగా బానోతు శివ, భానోత్ బావ్ సింగ్, మహిళా కమిటీ శాఖ కార్యదర్శిగా బానోతు చిట్టెమ్మ, సహాయ కార్యదర్శిగా గుగులోత్ శారద ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, అజ్మీర రామ్మూర్తి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు యడ్లపల్లి శంకరయ్య, బానోతు రాంకోటి, మాజీ ఎంపీపీ ఆరెంపుల సైదులు, మండల సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సమితి సభ్యులు ఏలూరి భాస్కర్, వీరబాబు, బానోతు సీతారావ్, గుగులోతు హరిదాస్ తదితరులు పాల్గొన్నారు

# సీతారామ కెనాల్ పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలి

## ■ కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం మే 21 నవభూమి ప్రతినిధి:** సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతారామ ఎత్తిపోతుల పథకం కెనాల్ భూ సేకరణ పై ఇరిగేషన్, సర్వే అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ కెనాల్ నిర్మాణానికి భూసేకరణ కోసం గ్రామసభలు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వారం రోజుల్లోగా గ్రామసభలు నిర్వహణ పూర్తి చేయాలన్నారు. కాల్వల ఏర్పాటుతో రైతులకు భూమి విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సర్వేయర్లు సమన్వయంతో భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేయర్లకు అవసరమైన ఆధునిక యంత్ర పరికరాలు, లాప్టాప్ లు అందజేస్తామన్నారు. భూ సర్వేలో ఆధునిక పద్ధతులను అవలంబించి వేగవంతంగా భూ సర్వే పూర్తి చేయాలన్నారు. భూ సర్వే లో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న చెరువులలో పూడిక తీయు విధంగా ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. చెరువుల వద్ద మార్కింగ్ ఏర్పాటు చేసి అవసరమైన రైతులకు పొలాల్లో ఉపయోగించుకునేందుకు మట్టిని తీసుకు వెళ్లే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. చెరువులన్నిటిలో పూడిక తీయడం ద్వారా నీటి నిల్వలు పెంచుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు. అధికారులందరూ దీనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి అన్ని చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. చెరువులు, కాలువల వెంట సుబాబులు, తంగేడు తాటి చెట్లను విస్తృతంగా నాటే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కాల్వల వెంట పిల్ల కాలువల నిర్మాణం, పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అవసరమైన సాండ్ బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు కాశయ్య, సుమ, ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈలు అర్జున్ రావు, సురేష్ కుమార్ అశ్వరావుపేట, ఇల్లందు ఈఈ చారి, డిఈ లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు సువర్ణ అవకాశం

- 24న వైరా జూనియర్ కాలేజి గ్రౌండ్‌లో
- మండల అధికారుల సన్నాహక సమావేశానికి
- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రాందాస్



**జూలురుపాడు, మే 21 (నవభూమి ప్రతినిధి)-** దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ సొంత లాభం కొంత మానుకొని పొరుగు వారికి మేలు చేయ గట్టి మేల్ తలపెట్టవోయ్... అన్న మహా కవి గురజాడ స్ఫూర్తి తో తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రజలకు ముఖ్యంగా యువతకు తన వంతుగా తోడ్పడాలనే సంకల్పంతో నిరుద్యోగుల కొరకు ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా విజయవంతానికి మండల స్థాయి సన్నాహక సమావేశంనిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని అన్నారు. ప్రత్యామ్నాయంగా ప్రయివేటు రంగంలో యువత ఉపాధి కోసం అవకాశాలు మెండుగా ఉంటాయి. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో, సింగరేణి కాలరీస్ సంస్థ
సి ఎం డి బలరాం సహకారంతో ఐదు వేల మందికి ఉద్యోగాల భర్తీ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 80 పైగా ప్రయివేటు సంస్థలు పాల్గొననున్న కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నామని తెలిపారు. పదవ తరగతి నుంచి పి జీ వరకు చదువుకున్న నిరుద్యోగులకు సువర్ణ అవకాశమనిఅన్నారు. అదే రోజు అభ్యర్థులు పేర్లు నమోదుకు హడావిడి లేకుండ ముందుగానే కర పత్రాలపై ఉన్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. మండలాల వారీగా వారికి కేటాయించిన స్థలంలో మండల అధికారులు వసతి ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ విషయాన్ని గ్రామ స్థాయిలో కార్యదర్శులు,అంగన్వాడి,ఐ కే పి, ఆశా కార్యకర్తలు నిరుద్యోగులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్,ఎం పి డి ఓ కరుణాకర్ రెడ్డి, ఎస్సై రవి,
ఎం పి ఓ తులసిరాం, ఏ ఓ దీపక్ ఆనంద్, ఉపాధి హామీ ఏ పి ఓ రవి కుమార్, ఐ కే పి ఏ పి ఓ సత్య నారాయణ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట రెడ్డి, మంగిలాల్,అన్ని శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**జూలురుపాడు, మే 21 (నవభూమి ప్రతినిధి)** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ భారత రత్న రాజీవ్ గాంధీ 34 వ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ పాల్గొన్నారు. రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి సాంకేతిక విప్లవం తీసుకొని వచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. యువ ప్రధానిగా దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతులు గడించి, దేశం కోసం ప్రాణాలు బలిదానం చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన సతీమణి సోనియా గాంధీ ఆయన అడుగు జాడల్లో నడుస్తూ తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ ను సాకారం చేశారని కృతజ్ఞతలు తెలిపారు. వారి స్ఫూర్తి తో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ఏర్పడిందన్నారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. మహిళా అభివృద్ధి కొరకు ప్రత్యేక కార్య క్రమాలు రూప కల్పన చేసి ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రానున్న రోజులలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలువనుందని అన్నారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మానవసేవే మాధవసేవకు తార్కాణం కాల్వ నాని: రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**పాల్వంచ టౌన్ మే 21 నవభూమి ప్రతినిధి:** మానవసేవే మాధవసేవ కు తార్కాణం కాల్వ నాని అని రాష్ట్ర ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలోని అగాపే మానసిక చెవిటి మూగ పాఠశాల కరస్పాండెంట్ కాల్వ విద్యాసాగర్ ( కె ఎస్ ఎస్ వి. సాగర్) (నాని) ఇటీవల మరణించారు. బుధవారం కాంట్రాక్టర్స్ కాలనీ ఆయన స్వగృహంలో జ్ఞాపకార్థ కూటమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో కొత్వాల మాట్లాడుతూ విధి వంచితులైన వికలాంగులకు సేవతోనే మానవ జన్మకు సార్ధకత లభిస్తుందన్నారు. కాల్వ నాని పేద ప్రజల బాగోగుల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి అని ఆయన కుటుంబ సభ్యులకు కొత్వాల సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాని సతీమణి త్రిసోలైట్, కుమారుడు కాల్వ సూరజ్, కేటీపీఎస్ 5, 6 చీఫ్ ఇంజనీర్ మేక ప్రభాకర్ రావు, కాంగ్రెస్ నాయకులు కాల్వ దేవదాస్, కాల్వ భాస్కరరావు, వై వెంకటేశ్వర్లు (రిటైర్డ్ ఏ డి ఈ), కందుకూరు రాము, బండి నాగరాజు, పులి సత్యనారాయణ, పరిమితి శివ తదితరులు పాల్గొన్నారు

# ఆలయాల్లో పూజలు నిర్వహించిన మల్లు నందిని

**ఏన్కూరు, నవభూమి,మే 21:** రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని బుధవారం ఏన్కూర్ లోని ఆలయాల్లో పూజ నిర్వహించారు. తొలుత గార్లడ్డు లోని శ్రీ లక్ష్మీనరసింహ దేవస్థానాన్ని సందర్శించారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం నాచారంలోని అద్భుత వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించారు. అక్కడ వీరభద్ర స్వామి ఆలయం, పద్మావతి అమ్మవారి ఆలయం, అద్భుత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఆమెకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం పరిసరాలన్నీ పరిశీలించి ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలూ నాయక్,ఎంపీటీసీ లచ్చిరాం నాయక్, మేడ ధర్మారావు వీరు నాయక్, తాళ్లూరి నవీన్, దళపతి భువనేశ్వర్ రాజు, గిద్దగిరి సత్యనారాయణ,నల్లమల శివకుమార్ నిమ్మల నాగేశ్వరరావు, మొగిలినాగరాజు ఎంత్రాతి సాయి, పంతగాని నరేష్, తదితరులు పాల్గొన్నారు



# రైల్వే పార్కింగ్ చార్జీలు తగ్గించాలి

- రైల్వే స్టేషన్ మేనేజర్‌కి వినతి
- పిడిఎస్‌యూ - పివైఎల్





**ఖమ్మం, నవభూమి మే 21:** రైల్వే స్టేషన్ లోని పార్కింగ్ ఛార్జీల తగ్గించాలని మరియు అధిక టెండర్ల పేరుతో పార్కింగ్ షెడ్ పాట పాడి పేదలపై పార్కింగ్ చార్జీలు నిలువుదోపిడీ చేస్తున్న రైల్వే పార్కింగ్ కాంట్రాక్టర్ రవి పై చర్యలు తీసుకోవాలని పిడిఎస్యు యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ , పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భారత్ లు అధికారులను డిమాండ్ చేశారు. పీ డి ఎస్ యూ ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ మేనేజర్ సుభాష్ చంద్రబోస్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు యు జిల్లా కార్యదర్శి వెంకటేష్ , పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి భారత్ లు మాట్లాడుతూ రైల్వే స్టేషన్లో ఉన్న పార్కింగ్ స్థలాలలను వేలంపాటలో అధిక ధరలకు పాట పాడుకొని రైల్వే స్టేషన్ పరిధిలో టూ వీలర్ పార్కింగ్ లో పెడితే రొండు గంటకు 15 రూపాయలు మూడు గంటలు కి అధికంగా 10రూపాయలు చొప్పున రెండు రోజులకు అక్షరాల 485 రూపాయలు వాహనదారులు దగ్గర నిలువుదోపిడీ వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టూ వీలర్ కాకుండా నాలుగు చక్రాల వాహనాలకు నెలకు పబ్లిక్ పేరుతో 2500 వరకు డబుల్ చార్జీ వసూలు చేస్తున్నారని విమర్శించారు. ఇదేంటి ఇంత అధికంగా చార్జర్లు వసూళ్లు చేస్తున్నానని కాంట్రాక్టర్ ని అడగ టెండర్స్ లో అధిక ధరకే పాట పాడాము గనకనే ఇంత చార్జీలు వసూలు చేస్తున్నాము అనడం విడ్డూరంగా ఉందన్నారు . ఒక ప్రయాణికుడు తన వెళ్ళవలసిన ట్రైన్ టిక్కెట్ కంటే ఎక్కువగా పార్కింగ్ పేరుతో వసూలు చేస్తున్నారని వారిపై ఆవేదన వ్యక్తం చేశారు . ప్రభుత్వ విధానాల ఫలితంగానే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే పార్కింగ్ ఛార్జీలు తగ్గించకపోతే రైల్వే స్టేషన్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు యశ్వంత్ పేరాల వెంకటేష్ ప్రసాద్ , ఈవెన్ నాయకులు రాము తదితరులు పాల్గొన్నారూ

# టీఎస్ ఆర్‌జెసి ఫలితాల్లో త్రివేణికి రాష్ట్ర స్థాయి ర్యాంకులు

**ఖమ్మం, నవభూమి మే 21:** టీఎస్ ఆర్ జె సి ఫలితాల్లో ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. ఈ ఫలితాల్లో షాహిస్తా 117 మార్కులతో రాష్ట్ర స్థాయి 26 వ ర్యాంక్, దీప్తి 104 మార్కులతో 43 వ ర్యాంక్ , హమ్సిక 111మార్కులతో 44 వ ర్యాంక్, విష్ణు 104 మార్కులతో 139వ ర్యాంక్, మాన్విత 93మార్కులతో 313 వ ర్యాంక్ సాధించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కేవలం ఎస్ఎస్సి ఫలితాల్లోనే కాదు ఏ పోటీ పరీక్షల్లో అయినా త్రివేణి విద్యార్థులు ముందంజలోనే ఉంటారని, ఇది ప్రతి రిజల్ట్స్ లో త్రివేణి విద్యార్థులు విజయదుందుభి మోగిస్తూ నిరూపిస్తున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్




క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# దేశ సమైక్యత సమగ్రతల కోసం బలిదానం చేసిన రాజీవ్ గాంధీ

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ టౌన్ మే 21 నవభూమి ప్రతినిధి:** దేశ సమైక్యత సమగ్రతల కోసం గాంధీ కుటుంబం బలిదానం అయిందని ఇందిరా, రాజీవ్ ల ఆశయాలే దేశానికి శ్రీరామరక్ష అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కార్యక్రమాలు నిర్వహించారు. రాజీవ్ కూరగాయల మార్కెట్ లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాల, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉగ్రవాదాన్ని రూపుమాపాలని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశాన్ని



అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన మహోన్నత వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. రాజీవ్ వారసునిగా ఆయన కుమారుడు రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నూకల రంగారావు, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణారావు, ఆర్టీసీ డైరెక్టర్ బాదర్ల జోషి, ఐ ఎన్ టి యూస్ నాయకులు ఎస్ ఏ జలీల్ ,కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఏడిఈ వై. వెంకటేశ్వర్లు, ఉండేటి శాంత వర్ధన్, పులి సత్యనారాయణ, చింతా నాగరాజు, బానోతు దేవిలాల్, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, ఎస్కే చాంద్ పాషా, వాసు మల్లసుందర్రావు, శనగా రామచందర్, బానోతు బాలాజీ, కొమర్రాజు విజయ్, భార్గవ్, ఎస్కే బాషా, సుమన్, రాంబాబు, యమ్మన మల్లికార్జున్, మస్నా శీను, కట్టా సోమయ్య, లింగ్యా నాయక్, రాములు నాయక్, బాలు నాయక్, కూరగాయల మార్కెట్ సభ్యులు చంద్రశేఖర్, సత్యనారాయణ, శివ, కిరణ్, ఉమా, దుర్గారావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## అశ్వాపురం మండలంలో ఎమ్మెల్యే పాయం పర్యటన

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే





**అశ్వాపురం మే 21 నవభూమి:** అశ్వాపురం మండలంలో పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని 60 లక్షల రూపాయల పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది. కళ్యాణపురం మండలంలోని సిసి రోడ్లను గొల్లగూడెంలోని అంగన్వాడి కేంద్రం శంకుస్థాపన, అశ్వాపురంలోని ఎస్సీ కాలనీ, బుడుగు బజార్, కాలువ బజారులో సిసి రోడ్లను ప్రారంభించడం సందర్భంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తూ ఎవరికీ ఏ సమస్య వచ్చినా వాటిని వెంటనే పరిష్కరిస్తూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ సంక్షేమంగా భావిస్తూ నిరంతరం ప్రజలతో మమేకమవుతున్నామని అన్నారు. అనంతరం పలుచోట్ల ఇందిరమ్మ ఇండ్ల సమస్యలపై వినతులను స్వీకరించారు. దఫాలుగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్‌తో మృతిచెందిన కుటుంబానికి సోసైటి ఆర్థిక సాయం



**అన్నపురెడ్డిపల్లి మే 21 నవభూమి:** మండల పరిధిలోని మర్రిగూడెం పంచాయతీ (తెలిజర్ల) లో పిఎసిఎస్ గుంపెన సోసిటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం నందు 15 మే 2025న ధాన్యం తూర్పాలు పోసేందుకు వెళ్లి కూలి మహిళ మామిడి రెమ్మల్య అనే మహిళకు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కి గురై మరణించడం జరిగింది. మామిడి రెమ్మల్య తండ్రి పుష్పరాజ్ కు వారి కుటుంబం సభ్యులు అయిన మామిడి రాజ్ కుమార్ కి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గుంపెన ద్వారా మానవతా దృక్పథంతో లక్ష రూపాయలు చెక్ ను సంఘం అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలా జరగడం చాలా బాధాకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు నల్లమోతు వెంకట నారాయణ, డైరెక్టర్ బోలు రామకృష్ణ, కొత్తూరు వెంకటేశ్వరరావు, ఎస్ కె రహీం తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత ఖమ్మం కోసం సంయమనం పాటిద్దాం

- జాతీయవాదులపై దాడి బాధాకరం
- నిందులపై తగు చర్యలు తీసుకోవాలి
- పోలీసు శాఖకు సుధాకర్‌రెడ్డి విన్నపం



**ఖమ్మం, నవభూమి మే 21:** ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు కులమతాలకతీతంగా సంబురాలు జరుపుకుంటుంటే ఖమ్మంలో అందుకు వ్యతిరేకంగా జాతీయవాదులపై దాడులు జరగడం బాధాకరమని, శాంతియుత ఖమ్మం కోసం జాతీయవాదులు, భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంయమనం పాటించాలని ఆ పార్టీ జాతీయ నాయకులు, మాజీ శాసన మండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి సూచించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో తిరంగ్ ర్యాలీ విజయవంతం కావడంతో పాటు, జాతీయవాదులకు అన్యమతస్తుల దాడిని గురించి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వివరించేందుకు జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో జిల్లాకు చెందిన రాష్ట్ర నాయకులు బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తిరంగ ర్యాలీ జరిగిన తీరు తెన్నులతో పాటు, జరిగిన గొడవకు గల కారణాల గురించి సుధాకర్‌రెడ్డి జిల్లా పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగ యాత్రకు అన్ని ప్రాంతాల్లో కులమతాలకతీతంగా ప్రజలు నీరజనాలు పడుతున్నారని, అదేమాదిరిగా ఖమ్మంలోనూ జరిగిందని, కానీ ర్యాలీ ముగింపు దశకు చేరిన తర్వాత ఇద్దరు అన్యమతస్తుల మూలంగా గందరగోళం జరిగిందని కోటేశ్వరరావు వివరించారు. అనంతరం ఇరువురు మూలాన వందలాది మంది గుమ్మిగూడి బిజెపి లీగల్ అడ్వయిజర్‌పై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి, కారకులైనవారిపై తగు చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అందుకు స్పందించిన సుధాకర్‌రెడ్డి ఇప్పటికే ఈ విషయాన్ని రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వారు విచారణ జరుపుతున్నారని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీసుశాఖకు సహకరించాలని, తద్వారా శాంతియుత ఖమ్మంని పునరావృత్తం చేసేందుకు కృషి చేయాలని బిజెపి శ్రేణులకు సుధాకర్‌రెడ్డి సూచించారు. జిల్లాలో సుమారు 3000 మంది తిరంగ యాత్రలో పాల్గొన్నారని, ముఖ్యంగా మాజీ జవాన్లు యాత్రను బలోపేతం చేయడంతో పాటు, దేశ సమగ్రతను, జాతి ఐక్యతను చాటిచెప్పేలా కృషి చేశారని అన్నారు. యాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలపడంతో పాటు, విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. దాడి ఘటన విషయంలో పోలీసులు త్వరితగతిన విచారణ పూర్తి చేసి నింధితులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, సన్నె ఉదయ్ ప్రతాప్, ఈవి.రమేష్, నున్నా రవి కుమార్, సుబ్బారావు, నంబూరి రామలింగేశ్వరరావు, రుద్ర ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

## చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

- సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి



**కొత్తగూడెం మే 21 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అధికారుల, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు. ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను ఆ కేసుల పురోగతిని గురించి తెలుసుకున్నారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా





కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు ఆ ప్రభుత్వం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్, ఎస్సై ఉమ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి..!

**ఉప్పల్-నవభూమి:** ఉప్పల్ నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి కోరారు. అదేవిధంగా నియోజకవర్గంలో మంచినీటి సమస్య రాకుండా కావాల్సిన ముందస్తు చర్యలను సైతం చేపట్టాలన్నారు. పరమేశ్వర్ రెడ్డి నియోజకవర్గం లోని కార్పొరేటర్ లతో కలిసి వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి నికలిసి నియోజకవర్గంలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలను వివరించారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని ఉప్పల్,కాప్రా సర్కిళ్ల పరిధిలోని కాలనీలలో డ్రైనేజీ సమస్య ఇటీవల తీవ్రమైనదని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ఎప్పటికప్పుడు డ్రైన్లను క్లీన్ చేయాలని కోరారు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో ఎల్ బి నగర్,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు మధుయాష్కి, రెడ్డి,ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు,

# అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎన్ఎస్ సెక్షన్ అమలు

## పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, క్రైం, నవభూమి, 21:** మే 22 నుండి 29 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని 38 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు అయా కేంద్రాల వద్ద ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:30 వరకు సెక్షన్ 163 బిఎన్ఎన్ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# పాల్వంచలో రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కరపత్రం ఆవిష్కరణ

## ఆవిష్కరించిన జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసు మల్ల సుందర్రావు



**పాల్వంచ మే 21 నవభూమి ప్రతినిధి:** ఈనెల 25న ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం పట్టణంలోని కేకే ఫంక్షన్ ( ఏసి )హాలులో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కు ముఖ్య అతిథిగా, ముఖ్య వక్తగా విచ్చేయుచున్న గౌరవ ఎమ్మెల్సీ డాక్టర్ అద్దంకి దయాకర్ విచ్చేయుచున్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎమ్మెల్సీగా ప్రమాణం స్వీకారం చేసిన ఆయనకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నారు. దానికి సంబంధించిన కరపత్రాలను పాల్వంచ పట్టణ కేంద్రంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసుమల్ల సుందర్రావుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలోబుధవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులుపల్లంటి రమేష్, పాల్వంచ పట్టణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు సనగ వెంకటేశ్వర్లు, ఎస్.కె చాంద్ పాషా, ఎండి రఫీ, కోళ్ల ప్రవీణ్, కావర్తి వెంకటాచారి, శనగ రామచంద్రరావు, శెట్టిపల్లి రజనీ బాబు, సాంబయ్య, వెంకటేశ్వర్లు, వంగలపూడి శ్రీను, నిట్ట అబ్బులు, బాబురావు, గొడ్ల మోహన్ రావు, ఇజ్జగాని రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# మతసామరస్యంతో పండుగలు జరుపుకోవాలి

■ పీస్ కమిటీ సమావేశంలో ఏసిపి రమణమూర్తి







**ఖమ్మం, క్రైం, నవభూమి, మే 21:** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే బక్రీద్, హనుమాన్ జయంతి పండుగలను సోదర భావంతో జరుపుకోవాలని టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల బక్రీద్ పండుగ, హనుమాన్ జయంతి పురస్కారించుకొని ఎలాంటి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవడానికి ఖమ్మం టౌన్ ఏసీపీ ఆధ్వర్యంలో బుధవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పీస్ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఖమ్మం టూ టౌన్ , ఖానాపురం హవేలీ, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లలో కూడా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఏసీపీ మాట్లాడుతూ బక్రీద్, హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు. ప్రధానంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి కమిషనరేట్ పరిధిలో పశు సంవర్ధక శాఖ సిబ్బందితో 7 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అంతేగాని చట్టాన్ని ఏవరు తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభధ్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుందని దీన్ని దృష్టిలో ఉంచుకొని వివిధ వర్గాల మతపెద్దలు యువత సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు. అదేవిధంగా నగరంలో ఏ చిన్న సంఘటన జరిగిన ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం ద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టిందని తెలిపారు. సభలు, సమావేశాలు, ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు. సమావేశంలో ఇన్స్‌పెక్టర్ కరుణాకర్, ఎస్సై మౌలానా పాల్గొన్నారు.

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

- ■ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ■ ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొని పోకుండా చర్యలు తీసుకోవాలి
- ■ ఖమ్మం నగరంలోని 57వ డివిజన్ పరిస్థితి, పలు ప్రాంతాలలో డ్రైనేజి వ్యవస్థను పరిశీలించిన జిల్లా కలెక్టర్









**ఖమ్మంనగరం, నవభూమి, మే 21:** ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, 57వ డివిజన్ లో పర్యటించారు. స్థానిక కార్పోరేటర్ రఫిదా బేగం ముస్తఫా, అధికారులతో కలిసి రమణగుట్ట, వికలాంగుల కాలనీ, జగ్జీవన్ రాం కాలనీలోని పలు ప్రాంతంలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. కలెక్టర్ కాలినడకన నడిచి ఆ ప్రాంతాలలో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్ స్తంబాలు, సైడ్ కాలువలు, డ్రైనేజి, రోడ్లు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో బురదకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. వికలాంగుల కాలనీలో శిధిలావస్థలో ఉన్న పాఠశాలను తొలగించి కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. స్థానిక పిల్లలకు విద్యా బోధనకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదంలో వ్యక్తి మృతి: కేసు నమోదు

**జూలూరుపాడు, మే 21 (నవభూమి ప్రతినిధి)** వ్యక్తిగత పని కోసం మండల కేంద్రానికి వచ్చి తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో వ్యక్తి మరణించిన సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. స్థానిక పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ మల్లయ్య కథనం ప్రకారం గత రాత్రి సుమారు 11:20 గంటల సమయంలో రామచంద్రపురం గ్రామానికి చెందిన పద్దం చిన్న నరసింహారావు,కల్తీ కార్తిక్ లు వ్యక్తిగత పనుల కొరకు జూలూరుపాడు వచ్చారని, కల్తీ కార్తిక్ వాహనం నడపుతుండగా చిన్న నరసింహారావు వెనకాల కూర్చున్నాడు.పనులు ముగించుకొని తమ యొక్క గ్లామర్ మోటార్ సైకిల్ పై తిరుగు ప్రయాణమయ్యారు. మార్గం మధ్యలో వెంగన్నపాలెం గ్రామ శివారున గల ఆర్కే ఫంక్షన్ హాల్ వద్దకు వచ్చేసరికి అకస్మాత్తుగా గేదెలు అడ్డు రావడంతో వాటిని తగిలి కింద పడిపోయారని క్రింద పడిపోయిన పద్దం నరసింహారావుకు తీవ్ర గాయాలు అక్కడిక్కడే మృతి చెందాడని,ద్విచక్ర వాహనమును అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా నడిపి తన భర్త మృతికి కారకుడైన కల్తీ కార్తిక్ పై చట్టపరమైన చర్య తీసుకోవాలని మృతుడి భార్య పద్దం రోజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# హత్య కేసు ఛేదించిన పోలీసు అధికారులకు డిజిపి ప్రశంసలు





**ఖమ్మం, క్రైం, నవభూమి, మే 21:** గత ఏడాది డిసెంబర్ నెలలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో జరిగిన వృద్ధ దంపతుల హత్యకేసును చేదించడంలో కీలక పాత్ర పోషించిన కూసుమంచి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ టి. సంజీవ్, నేలకొండపల్లి కానిస్టేబుల్ యం.నాగరాజు ను రాష్ట్ర డీజీపీ జితేందర్ అభినందించారు. బుధవారం హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వారిని అభినందించారు

# ప్రభుత్వ స్థలాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటాం

## ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు

## తాసిల్దార్ వాణిరెడ్డి, ఉప్పల్ సర్వేనెంబర్ 789/1లో ప్రభుత్వ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

**ఉప్పల్-నవభూమి :** ప్రభుత్వ స్థలాల రక్షణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ తాసిల్దార్ వాణిరెడ్డి పేర్కొన్నారు,ఉప్పల్ తాసిల్దార్ వాణిరెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్,ఐ సామ్సన్ పాల్,జూనియర్ అసిస్టెంట్ వెంకన్న,అలివేలు ఇతర అధికారులు బుధవారం ఉప్పల్ మండల పరిధిలోని ఉప్పల్ లోని హై కోర్టు కాలనీలోని సర్వేనెంబర్ 789/1లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు పెట్టడం జరిగింది, ఉప్పల్ లోని హైకోర్టు కాలనీలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు రెవెన్యూ నడుం బిగించింది,బోర్డులను తొలగిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఉప్పల్ తాసిల్దార్ వాణి రెడ్డి హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు,

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి





**ఖమ్మం నవభూమి మే 21:** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి భారత మాజి ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.అనంతరం మయూరి సెంటర్ నందు గల రాజీవ్ గాంధీ విగ్రహానికి మరియు కాలువ ఒడ్డులోని రాజీవ్ గాంధీ గారి విగ్రహానికి శ్రేణులతో కలిసి పూల మాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశానికి సాంకేతికతను తీసుకువచ్చి సమాచార విప్లవ పితామహుడు గా పేరుపొందిన గొప్ప యోధుడు రాజీవ్ గాంధీనేనని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అన్నారు.

భారత ఆరవ ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ మరణాంతరం తన 40 ఏండ్ల వయసులో దేశానికే ప్రధాని అయ్యారని తన పదవీ కాలంలో రాజీవ్ పలు గొప్ప సంస్కరణలకు నాంది పలికారని అవి నేడు ఎంతో ఉపయోగకరమైనవిగా నిరూపితం అవుతున్నాయని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించిందనీ కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో వారు అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టారని, రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారనీ దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుందన్నారు. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించారని శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశారని తెలిపారు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని అన్నారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ మాటలను గుర్తు చేస్తూ తరతరాల శ్రమ ద్వారా నిర్మితమైన నాగరికత,మనది అని క్షీణించడానికి ఒక్క తరం చాలు, మన సోమరితనం, నిష్క్రియాపర్వం దానికి కారణం కాకూడదని,ప్రజాస్వామ్య విధానంలో దేశాన్ని నిర్మించేందుకు ఓర్పు పట్టుదల ఉండాలని అనేవారని కొనియాడారు.మనం అందరం వారు చూపిన బాటలో నడవడమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర,జిల్లా నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,కొత్తా సీతారాములు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, యడ్లపల్లి సంతోష్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, మడూరి ప్రసాద్,చామకూరి వెంకటనారాయణ, గజ్జల లక్ష్మీ వెంకన్న, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మూడుముంతల గంగరాజు యాదవ్,నగర కాంగ్రెస్ నాయకులు నరాల నరేష్, కామా అశోక్, కాళంగి కనకరాజు, బెడద సత్యనారాయణ, బీరెడ్డి రమేష్, కాంపాటివెంకన్న, అవాజ్ గౌస్,గుడిపూడి గోపి, భూక్యా సురేష్ నాయక్, పర్వత శ్రీనివాస్, ఫరీద్ ఖాద్రి,దారమల్ల భాస్కర్, షేక్ పాషా, జాకీర్ హుస్సేన్, యూసఫ్, గోపాలరావు, బండి నాగేశ్వరరావు,యాసబోయిన శ్రీశైలం,బబ్బూరి నరేంద్ర, జగదీష్ ,తిరుమలరావు,పత్తికొండ శ్రీను, వేణు,లక్ష్మీ,సుగుణ, జ్యోతి, రమాదేవి, జ్యోష్ణ, కలిమెల భద్రం, బడేమియా, వీరయ్య గౌడ్,నారాయణ,వాసిం భాయ్,నరసింహారావు, బచ్చలికూరీ నాగరాజు, రమణ తదితర నాయకులు పాల్గొన్నారు

# పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలి

- పోడు భూములకు హక్కు పత్రాలు వెంటనే ఇవ్వాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ డిమాండ్



**ములకలపల్లి మే 21 నవభూమి:** అర్హులైన ప్రజలందరికీ నిండు ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని మాదారం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల సదస్సు లో ఆయన పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఇండ్ల స్థలాలు లేని అనేక మంది పేద ప్రజలు ఇండ్ల లేక అద్దె ఇండ్ల లో జీవనం గడుపుతున్నారని, అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు వచ్చేవరకు ప్రభుత్వంపై పోరాలు నిర్వహించాలన్నారు. సిపిఎం పార్టీ నిర్వహించిన పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వం దిగివచ్చి పోడు సాగు దారులకు హక్కు పత్రాలు ఇచ్చిందన్నారు. కొంత మంది పోడు సాగు దారులకు అధికారుల తప్పిదం కారణం హక్కు పత్రాలు రాలేదని హక్కు పత్రాలు రాని సాగు ఉన్న పోడు భూములకు వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సాగు లో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2 లక్షల పైబడి ఉన్న రైతులందరీకి రైతు రుణాలు వెంటనే మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక రాజకీయాల జోక్యం లేకుండా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో వేంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా యువత కు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పేద యువతకు లబ్ధి చేకుర్చాలని యువత కు ఉపాధి కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య,అన్నవరపు సత్యనారాయణ, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండబోయిన వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, పాల్వంచ మండల కార్యదర్శి పాకాల వెంకటరావు, మాలోత్ రావుజా, ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, అమల, బుక్య శ్రీదేవి, వరుస శ్రీరాములు, లక్ష్మీ నరసయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, కుంజా రామ్మూర్తి, గోగ్గల ఆదినారాయణ, చనగాని వినోదు, గణప సత్యం మరియు రమణ తదితరులు పాల్గొన్నారు

## నూతన విద్యా సంవత్సరానికి సరైన ప్రణాళికలు రూపొందించాలి

**- ఎన్రోల్మెంట్ సంఖ్యను పెంచాలి**

**- జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ**





**ఖమ్మం రూరల్, నవభూమి, మే 21:** 'ఉపాధ్యాయులు రాబోవు నూతన విద్యా సంవత్సరానికి సరైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఏదులాపురం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్రోల్మెంట్ సంఖ్యను పెంచుతూ నిలకడగా ఉండే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మూడ్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## మంగీలాల్ స్వగృహాన్ని సందర్శించిన మల్లు నందిని



**జూలూరుపాడు, మే 21 (నవభూమి ప్రతినిధి)-** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి,అమ్మ ఫౌండేషన్ అధినేత మల్లు నందిని బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోతు మంగీలాల్ స్వగృహానికి విచ్చేశారు. మండల పరిధి లోని గంగారం తాండ లో మల్లు నందినికి మంగీలాల్ దంపతులు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.అనంతరం నందిని తేనెటి విందు స్వీకరించారు.వారి కుటుంబ సభ్యుల క్షేమ సమాచారం తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ సేవలు ఎన్నటికీ మర్చిపోలేనివి

**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, మే 21:** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు ఎన్నటికీ మర్చిపోలేని అని కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ తెలిపారు. గురువారం రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా బలం రాయిలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సేవలను భారతదేశ ప్రజలు ఎన్నింటికి మర్చిపోలేరని వివరించారు.

# అమరవీరుల స్ఫూర్తితో...
# పాలేరు డివిజన్‌లో భూ పోరాటాలు

**■ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటి సరళ పిలుపు**





**ఖమ్మం రూరల్, నవభూమి, మే 21:** అమరవీరుల స్ఫూర్తితో పాలేరు డివిజన్లో భూ పోరాటాలు నిర్వహించనున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బుగ్గవీటీ సరళ పిలుపునిచ్చారు. ఉమ్మడి ఖమ్మం డివిజన్‌లోని గుదిమళ్ళ గ్రామంలో అరాచక శక్తులతో హత్యకు గురైన అమరవీరులు పేరం రంగయ్య, సాల్వే ముత్తయ్యల వర్ధంతి సభ బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని గుదిమళ్ళ గ్రామంలో నిర్వహించారు. పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నెకంటి సంగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అరాచక శక్తులతో హత్యకు గురైన నాయకులు చాలామంది ఉన్నారని, వారిలో వీరిద్దరు కూడా ఉన్నారన్నారు. గుదిమళ్ల గ్రామంలో సిపిఎం పార్టీని లేకుండా చేయాలని అరాచక శక్తులు కలలు కన్నారని, అయినా వారు కన్న కలలన్నీ నేల మీద తెప్పలాగా ఉన్నాయన్నారు. ఈ గ్రామంలో రైతులు, వ్యవసాయ కార్మికులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు సిపిఎం పార్టీ అండతోనే ఉన్నారని తెలిపారు. ప్రజల మద్దతు ఉన్నంతకాలం, ప్రజలలో పనిచేస్తున్నంతకాలం సిపిఎం పార్టీకి కొదవ ఉండదని, ప్రజలు సిపిఎం పార్టీని కంటికి రెప్పలా కాపాడుకుంటారని ఆమె అన్నారు. అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పించారు. ఈ వర్ధంతి సభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు వడ్లమూడి నాగేశ్వరరావు, నందిగామ కృష్ణ, పార్టీ మండల కమిటీ సభ్యులు చామకూరి రవీందర్, అరవపల్లి శ్రీనివాస్, వట్టికూటి నరేష్, శాఖ కార్యదర్శులు జింక బాలరాజు, దగ్గుపాటి వైకుంఠం, వరగాని వెంకటయ్య, పల్లె శ్రీనివాసరావు, శాఖ సభ్యులు గోగుల శ్రీనివాసరావు, నాగటి రాంబాబు, సాల్వే ముత్తయ్య, కత్రం ఉపేందర్, చెరుకూరి రామకృష్ణ, రానేరు సత్యం, రానేను నాగేశ్వరరావు, తమ్మిశెట్టి గోపయ్య, కే కొండయ్య, డాక్టర్ మహమ్మద్ దస్తగిరి, జింక నాగయ్య, గ్రామ మాజీ ఎంపీటీసీ చేకూరి వెంకటేశ్వర్లు, సాల్వే పుష్పలీల, చల్ల తిరపయ్య, చల్ల వెంకయ్య, చల్ల గోపయ్య తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి వర్క్‌షాప్‌లో ప్రపంచ రక్తపోటు దినోత్సవం

**■ కార్మికులకు అవగాహన కల్పించిన డాక్టర్ లలిత**







**కొత్తగూడెం మే 21 నవభూమి ప్రతినిధి:** ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం ఏరియాలోని వీకే వర్క్‌షాప్‌లో రక్తపోటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. వర్క్‌షాప్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎ. ఉపేందర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిట్ కార్యదర్శి మధు కృష్ణ అధ్యక్షత వహించారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి డాక్టర్ లలిత ముఖ్య అతిథిగా పాల్గొని కార్మికులకు రక్తపోటు నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ లలిత మాట్లాడుతూ రక్తపోటు నియంత్రణకు కొన్ని ముఖ్య సూచనలు చేశారు. ఉప్పు, కొవ్వు, చక్కెర తగ్గించి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తీసుకోవలని, పొటాషియం అధికంగా ఉండే అరటిపండ్లు, ఆకుకూరలు వంటివి మేలు చేస్తాయనీ, ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వేగంగా నడవడం, జాగింగ్, సైక్లింగ్ వంటివి చేయాలన్నారు. అధిక బరువు రక్తపోటుకు ప్రధాన కారణమని మద్యపానం, ధూమపానం మానేయాలని ఈ అలవాట్లు రక్తపోటును తీవ్రతరం చేస్తాయి. ధ్యానం, యోగా, శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని తగ్గించి రక్తపోటును అదుపులో ఉంచుతాయనీ, రోజుకు 7-8 గంటల నాణ్యమైన నిద్ర చాలా అవసరమని, రక్తపోటును ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని. సొంత వైద్యం చేసుకోవద్దని. ఒకవేళ వైద్యులు మందులు సూచిస్తే, వాటిని క్రమం తప్పకుండా వాడలని, ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా రక్తపోటును అదుపులో ఉంచుకోవడమే కాకుండా, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చనీ తెలిపారు. వర్క్‌షాప్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఉపేందర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి అండ్ ఎండీ బలరాం కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజు ఆ ఆదేశాలను అమలు చేస్తూ కార్మికుల శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. కార్మికులు దురలవాట్లకు దూరంగా ఉండాలని తమ ఆరోగ్యం పట్ల తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ, రక్తపోటు కొరకు తమ వర్క్ షాప్ కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించి కార్మిక శ్రేయస్సు కోసం పాటుపడుతున్న సంస్థ సి అండ్ ఎండీ బలరాం గారికి, జనరల్ మేనేజర్ షాలెం రాజు గారికి కృతజ్ఞతలు తెలిపారు. యాజమాన్యం మరియు వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి సత్తార్ పాషా ఓట్ ఆఫ్ థాంక్స్ చెబుతూ, కార్మికులందరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఫోర్‌మెన్‌లు నాగమోహన్, వెంకట్రామ్, రవి, సీనియర్ కార్మికులు, అన్ని సెక్షన్ల కార్మికులు, అప్రెంటిస్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజీవ్ ఆశయాల సాధన కృషి చేయాలి



**ఏన్కూరు. నవభూమి మే 21 :** దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. రాజీవ్ వర్ధంతి వేడుకలను ఏన్కూరు లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రధాన సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, మండల నాయకులు లచ్చి రామ్ నాయక్,వాసిరెడ్డి నాగేశ్వరరావు, పూర్ణ కంటి మైసారావు, చందమామ నరసింహారావు, నల్లమల శివ కుమార్, ముక్తి వెంకటేశ్వర్లు, బానోత్ రామారావు, నిమ్మల నాగేశ్వరరావు, తాళ్లూరి నవీన్, దళపతి భువనేశ్వర్ రాజు, స్వర్ణ ప్రహ్లాద రావు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఆర్‌జేసి ఫలితాల్లో విశ్వశాంతి విద్యార్థినికి 495 ర్యాంకు



**ఇల్లెందు రూరల్ మే 21 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ (టిజీ ఆర్ జే సి) సెట్ - 2025 ఫలితాలు బుధవారం విడుదల అయ్యాయి. ఈ ఫలితాల్లో ఇల్లెందు మండలం ముకుందాపురం గ్రామంలోని విశ్వశాంతి విద్యాలయం విద్యార్థిని లవిశెట్టి కీర్తన అత్యుత్తమ ర్యాంకు సాధించింది. 61,476 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా కీర్తన 495వ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటింది. వేల మంది విద్యార్థులు పోటీ పడగా వందల్లో ర్యాంకు సాధించడం విశేషం. బయ్యారం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన లవిశెట్టి మహేష్ - యమున దంపతుల కూతురు కీర్తన చదువులో ఎప్పుడూ ముందుండేది. 10వ తరగతి ఫలితాల్లోనూ 600 మార్కులకు గాను 540 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. టిజి ఆర్ జే సి ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని లవిశెట్టి కీర్తన ను విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ తుమ్మలపల్లి ప్రసాద్, ప్రిన్సిపాల్ తుమ్మలపల్లి రమాదేవి, ఉపాధ్యాయులు అభినందించారు. ఇల్లెందు, బయ్యారం మండలాల్లోని గ్రామీణ ప్రాంతంలోని సాధారణ విద్యార్థులను మంచిగా తీర్చిదిద్ది ఉన్నత విద్యా వంతులుగా తయారు చేస్తున్నామన్నారు. గత 31 సంవత్సరాలుగా అతి తక్కువ ఫీజులతో విద్యా సేవలను అందించడం జరుగుతుందని, ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లోనూ ఉత్తీర్ణులైన 28 మంది విద్యార్థుల్లో 13 మంది 500 లకు పైగా మార్కులు సాధించడం విశేషం అన్నారు. విశ్వశాంతి విద్యాలయం దినదినాభివృద్ధి చెందడంలో విద్యార్థుల తల్లి తండ్రుల సహకారం మరువలేనిదని అన్నారు

# సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో మార్పు జరగాలి

- కొత్తగూడెం నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- పాల్వంచ మండలంలో రూ.4.49 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**పాల్వంచ టౌన్ మే 21 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలంలో జిల్లా రైతాంగానికి సాగునీటి కష్టాలు తీర్చేవిధంగా, ఈ ప్రాంత రైతులకు ఈ జిల్లా నీటి వనరు ఉపయోగపడే విధంగా సీతారామ ప్రాజెక్టు, కాల్వల నిర్మాణం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. బుదవారం మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలు పరిధిలో 4.49 కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణానికి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ నాటి పాలకులు అనాలోచిత నిర్ణయాలతో గోదావరి జలాలు ఈ జిల్లా ప్రజలకు అందకుండా పోయే ప్రమాదం ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సాగునీటిని అందించాలని ప్రత్యేకంగా కొత్తగూడెం నియోజకవర్గానికి అధిక సాగునీటిని అందించాలని అన్నారు. ఇప్పటికే పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని ఈ జిల్లా రైతులకు నీరు అందించేందుకు కృషి జరుగుతుందని తెలిపారు. పట్టణాలకు దీటుగా గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గల్లీకి రహదారులు డ్రైన్ల నిర్మాణానికి పక్కా ప్రణాళికతో నిధులు వెచ్చిస్తున్నామని, అతి త్వరలోనే చిన్న చిన్న గల్లి రోడ్లను కూడా నిర్మిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచడానికి ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు తెలిపారు. మండల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతగా, పదికాలాలపాటు నిలిచివుండేలా చేపట్టాలని అందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నిర్మాణాల్లో లోపాలు జరిగితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో జరుగుతున్న నిర్మాణ పనులపై దృష్టిసారించి నాణ్యతతో పనులు జరిగేలా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదే కాకుండా ప్రజలపై కూడా ఉంటుందన్నారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందా మని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ దార ప్రసాద్, ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ రామకృష్ణ, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, టీడీపీ రాష్ట్ర నాయకులు కనగాల అనంతరాములు, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, నాయకులు శనగరపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, వైఎస్ గిరి, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, కొండా వెంకన్న, బాలినేని నాగేశ్వరావు ఉపేందర్, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు వివిధ శాఖల డిఈ లు, ఏఈలు, అధికారులు, స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.











# టేకులపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన అడిషనల్ కలెక్టర్

**టేకులపల్లి మే 21 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన టేకులపల్లి మండలం సులానగర్ గ్రామంలో ఉపాధి హామీ పని రైతు చింతారాములు ఫారం పాండ్ పనిని పరిశీలించారు. కూలీలకు కనీస వేతనం, సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరలో ఉపాధి శ్రామికులకు పనిముట్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సులానగర్, లచ్చగూడెం, కిష్టారం కొప్పురాయి, పేట్రంచేలక, ముత్యాలంపాడు క్రాస్ రోడ్ గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను తనిఖీ చేశారు. సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఖాళీగా ఉన్న బ్యాగులను వెంటనే మొలకెత్తే విత్తనాలను నాటాలని, మొక్కలను వెంట వెంటనే షిఫ్టింగ్, గ్రేడింగ్ చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. కోయగూడెం గ్రామపంచాయతీలో మునగ సాగు చేస్తున్న రైతు పకీర తోటను పరిశీలించి, రైతును సాగు గురించి అడిగి తెలుసుకున్నారు. దిగుబడి ఎక్కువ రావాలంటే వాడవలసిన మందులు గురించి రైతుకు పలు సూచన చేశారు. గ్రామాలలో ఏర్పాటుచేసిన ఇంకుడు గుంటల నిర్మాణాలను పరిశీలించి, ఇంకా ఎక్కువ మొత్తంలో ముఖ్యంగా



నర్సరీలలో పార్కులలో విద్యాసంస్థలలో కార్యాలయంలో, అవకాశం ఉన్న ప్రతి చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసి, నిర్మాణాలను ఆన్లైన్లో అప్లోడ్ చేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో బోరు బావి వున్న ప్రతి రైతుకు కచ్చితంగా ఫారం పాండు నిర్మాణాలను ఏర్పాటు చేయాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. కూలీలకు వేతన రేటు ప్రతి రోజు 307 రూపాయలకు తగ్గకుండా పని చేయించాలని సిబ్బందిని ఆదేశించారు.



పనిచేస్తున్న ప్రతి ఉపాధి శ్రామికుడు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఉపాధి సిబ్బంది ఎక్కువ స్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కాళంగి శ్రీనివాస్, ఈసి తిరుపతయ్య, కార్యదర్శులు పవిత్ర, కవిత, కృష్ణ చైతన్య, సంజీవ్, సాంకేతిక సహాయకులు ఈశ్వరి, చంద్మల్, క్షేత్ర సహాయకులు సత్యనారాయణ, లకన్, పూర్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు